# నిర్వాణోపనిషత్తు

– డా. కుప్పా నరసింహమూర్తి

**ఉపోద్ఘాతము :**

మానవ జీవనము యొక్క పరమ లక్ష్యమైన నిర్వాణం {మోక్షం} గురించిన, అతి రహస్యమైన తత్సాధనోపాయాల గురించిన, వివరణ సూత్రాత్మకంగా ఈ లఘూపనిషత్తులో ప్రతిపాదితమై ఉంది.

ఉత్తమ స్థాయి సాధకుల నడవడికను వివరిస్తూ, సన్యాసాశ్రమం స్వీకరించిన వారు తమ తమ సాధనా బలంతో హంస – పరమహంస స్థాయిని పొందుతూ ఉంటారు.

నిరంతరం భూత దయతో, హంసలాగా వివేకంతో, నడుచుకొంటూ, సర్వభూతాంతర్వర్తి అయిన పరమాత్మను ఉపాసిస్తూ, ఉండే వారిని పరమహంస అంటారు. వీరు ధైర్యం అనే బొంతని, ఉదాసీనత అనే కౌపీనాన్ని, విచారణ అనే దండాన్ని, ఆత్మ భావన అనే పాదుకలను, బ్రహ్మ దర్శనం అనే లక్ష్యాన్ని, కలిగి ఉంటారు.

ఇక సద్గురువు యొక్క మార్గదర్శనంలో, యోగాభ్యాసం చేసే యోగి, పరమానందీ ముద్రలో (జగత్తులో ఏ వస్తువును చూసినా అది పరమాత్మ స్వరూపం / అఖండానంద రూపం అని భావించుట) మొదలగు యోగముద్రలను ధరించాలి.

ఈ జగత్తు, ఆకాశంలో మేఘాలను చూసి "ఏనుగు కదులుతోంది" అన్నట్లుగా, అవాస్తవమైనది. తాడులో పాములాగా, మోహ గుణజాల కల్పితం అని వివేకంతో నిశ్చయించుకుంటూ, స్వబుద్ధితో నిర్మించుకున్న కలల లాగా, ఆ స్వాప్నిక జగత్తు

స్వప్నసమయంలో వాస్తవమైనప్పటికీ, జాగ్రద్దశలో అవాస్తవమని అనుభవంలోకి వచ్చినట్లు, జీవులకు అనేక బంధములు కలిగిస్తున్న ఈ జగత్తు కూడా అవాస్తవమే, సహజ సత్యము కాదు. మోహజనితము, అని తెలుసుకోవాలి.

దేనికైతే మార్పులు, చేర్పులు ఉండవో అదే అమృతము, అదే అనంతము ఇత్యాది శాస్త్ర వాక్యములను అనుసంధానం చేసుకుంటూ ఉండాలి.

అవాఙ్మనోగోచరుడైన, నిత్య సత్యమైన, పరబ్రహ్మను ధ్యానిస్తూ, కుండలినీ శక్తిని ఉత్తేజింపజేసిన సాధకుడు జీవన్ముక్తుడు అవుతాడు. ఇదే ప్రతి మానవుడి ప్రధాన లక్ష్యం. ఇదే బ్రహ్మ సంవిత్ (సత్= ఉనికిని, విత్=తెలుసుకొనుట) అని, ప్రస్తావింపబడి ఉంది. ఇక మధ్యమ స్థాయి సాధకుని నడవడికను నిర్దేశిస్తూ, సాధకుడైన, యోగియైన, సంన్యాసి జ్ఞానపూర్వకంగా 'సోహం' అనే అజపా గాయత్రిని, (హంస మంత్రాన్ని) ఉపాసించాలి.

ప్రతినిత్యం ఆనందం అనే బిక్షను స్వీకరిస్తూ, మనసును నిర్మలంగా ఉంచుకొంటూ, ఆనంద వనంలో సంచరిస్తూ, ఉండాలి.

అందుకోసం బ్రహ్మచర్యం, అంతర్బహిరింద్రియ నిగ్రహము, కామ క్రోధాధులను పూర్తిగా వదిలిపెట్టుట, జీవాత్మగా ఉన్నది పరమాత్మయే; "నటుడే పాత్రగా, పాత్రధారుడే నటుడుగా ఉన్నాడు" అనే అద్వితీయ సదానంద భావన చేస్తూ ఉండాలి. అని మోక్షకాంక్షి అయిన సాధకుని కర్తవ్యాల వివరణ ఉన్నది.

విశేషంగా ఇక్కడ – శారదా చేష్టా= చేసే పనులన్నీ ఆత్మ విద్యా సమన్వితమై (ఏకాత్మభావనతో) ఉండుట, ఉన్మనీ గతిః= మనస్సుకు తెలిసేదంతా ఆత్మయందే లయింపజేయుట, నిర్మల గాత్రం= ఓంకారోపాసనతో దేహ–మనో –బుద్ధి –చిత్త–అహంకారాలను నిర్మలము చేసుకొనుట. సంన్యాసం= బ్రహ్మయందే సర్వమూ ఉన్నది.

ఇదంతా ఆత్మ యొక్క విన్యాసమే అనే భావన. పర-అవర ఐక్య రసాస్వాదనం, సర్వసందేహనివృత్తి, నిర్వాణం, ఇత్యాది జటిల సావధానాధ్యేయ విషయాలు సూత్రాత్మకంగా, సంక్షేపంగా, ప్రతిపాదింపబడి ఉన్నవి.

**స్వస్తి**

# నిర్వాణోపనిషత్ (ఋగ్వేదీయ సంన్యాసోపనిషత్)

శ్లో. నిర్వాణోపనిషద్వేద్యం నిర్వాణానందతుందిలం ।
త్రైపదానందసామ్రాజ్యం స్వమాత్రమితి చింతయేత్ ॥

ఓం వాఙ్మే మనసి ప్రతిష్ఠితా। మనో మే వాచి ప్రతిష్ఠితం ।
ఆవిరావీర్మ ఏధి । వేదస్య మా ఆణీస్థః । శ్రుతం మే మా ప్రహాసీః ।
అనేనాధీతేనాహోరాత్రాన్సందధామి । ఋతం వదిష్యామి। సత్యం వదిష్యామి ।
తన్మామవతు । తద్వక్తారమవతు । అవతు మామవతు వక్తారం ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

## అథ నిర్వాణోపనిషత్ ప్రారంభః (వ్యాఖ్యాస్యామః)

పరమహంసః సోఽహం । పరివ్రాజకాః పశ్చిమలింగాః ।
మన్మథ క్షేత్రపాలాః । గగనసిద్ధాంతః అమృతకల్లోలనదీ ।
అక్షయం నిరంజనం । నిఃసంశయ ఋషిః ।
నిర్వాణోదేవతా । నిష్కులప్రవృత్తిః । నిష్కేవలజ్ఞానం ।
ఊర్ధ్వామ్నాయః । నిరాలంబ పీఠః । సంయోగదీక్షా ।
వియోగోపదేశః । దీక్షాసంతోషపానం చ ।
ద్వాదశావదిత్యావలోకనం । వివేకరక్షా ।
కరుణైవ కేలిః । ఆనందమాలా ।
ఏకాంతగుహాయాం ముక్తాసనసుఖగోష్ఠీ । అకల్పితభిక్షాశీ ।
హంసాచారః । సర్వభూతాంతర్వర్తీ హంస ఇతి ప్రతిపాదనం ।
ధైర్యకంథా । ఉదాసీన కౌపీనం । విచారదండః ।
బ్రహ్మావలోకయోగపట్టః ।శ్రియాం పాదుకా । పరేచ్ఛాచరణం ।
కుండలినీబంధః । పరాపవాదముక్తో జీవన్ముక్తః ।

శివయోగనిద్రా చ । ఖేచరీముద్రా చ । పరమానందీ ।
నిర్గతగుణత్రయం । వివేకలభ్యం మనోవాగగోచరం ।
అనిత్యం జగద్యజ్జనితం స్వప్నజగదభ్రగజాదితుల్యం ।
తథా దేహాదిసంఘాతం మోహగుణజాలకలితం తద్రజ్జుసర్పవత్కల్పితం ।
విష్ణువిద్యాదిశతాభిధానలక్ష్యం ।
అంకుశో మార్గః । శూన్యం న సంకేతః ।
పరమేశ్వరసత్తా । సత్యసిద్ధయోగో మఠః ।
అమరపదం తత్స్వరూపం ।
ఆదిబ్రహ్మస్వసంవిత్ । అజపా గాయత్రీ । వికారదండో ధ్యేయః ।
మనోనిరోధినీ కంథా । యోగేన సదానందస్వరూపదర్శనం ।
ఆనంద భిక్షాశీ । మహాశ్మశానేఽప్యానందవనే వాసః ।
ఏకాంతస్థానం । ఆనందమఠం । ఉన్మన్యవస్థా ।
శారదా చేష్టా । ఉన్మనీ గతిః । నిర్మలగాత్రం ।
నిరాలంబపీఠం । అమృతకల్లోలానందక్రియా ।
పాండరగగనం । మహాసిద్ధాంతః ।
శమదమాదిదివ్యశక్త్యాచరణే క్షేత్రపాత్రపటుతా ।
పరావరసంయోగః । తారకోపదేశాః । అద్వైతసదానందో దేవతా ।
నియమః స్వాంతరింద్రియనిగ్రహః ।
భయమోహశోకక్రోధత్యాగస్త్యాగః । అనియామకత్వనిర్మలశక్తిః ।
స్వప్రకాశబ్రహ్మతత్త్వే శివశక్తిసంపుటిత ప్రపంచచ్ఛేదనం ।
తథా పత్రాక్షాక్షికమండలుః ।
భవాభావదహనం । బిభ్రత్యాకాశాధారం ।
శివం తురీయం యజ్ఞోపవీతం । తన్మయా శిఖా ।

చిన్మయం చోత్సృష్టిదండం । సంతతాక్షికమండలుం ।
కర్మనిర్మూలనం కంథా । మాయామమతాహంకారదహనం ।
శ్మశానే అనాహతాంగీ । నిస్త్రైగుణ్యస్వరూపానుసంధానం సమయం ।
భ్రాంతిహరణం । కామాదివృత్తిదహనం । కాఠిన్యదృఢకౌపీనం ।
చీరాజినవాసః । అనాహతమంత్రః । అక్రియయైవ జుష్టం ।
స్వేచ్ఛాచారస్వస్వభావో మోక్షః పరం బ్రహ్మ ।
ప్లవవదాచరణం । బ్రహ్మచర్యశాంతిసంగ్రహణం ।
బ్రహ్మచర్యాశ్రమేఽధీత్య ససర్వసంవిన్న్యాసం సంన్యాసం ।
అంతే బ్రహ్మాఖండాకారం । నిత్యం సర్వసందేహనాశనం ।
ఏతన్నిర్వాణదర్శనం । శిష్యం పుత్రం వినా న దేయమితి ।

**॥ ఇత్యుపనిషత్ ॥**

ఓం వాఙ్మే మనసి ప్రతిష్ఠితా। మనో మే వాచి ప్రతిష్ఠితం ।
ఆవిరావీర్మ ఏధి । వేదస్య మా ఆణీస్థః । శ్రుతం మే మా ప్రహాసీః ।
అనేనాధీతేనాహోరాత్రాన్సందధామి । ఋతం వదిష్యామి। సత్యం వదిష్యామి ।
తన్మామవతు । తద్వక్తారమవతు । అవతు మామవతు వక్తారం ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**ఇతి నిర్వాణోపనిషత్తు సమాప్తః**